# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన **నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో** ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి

అన్నమయ్య

సోమవారం 21 ఏప్రిల్ 2025 : పేజీలు 8






ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# చంద్రన్న జయహో

- -ది లీడర్ దీర్ఘాయుష్మాన్‌భవ,,,
- -విజనరీ లీడర్ కు గ్రామ గ్రామాన జన్మదిన వేడుకలు
- -అంబరాన్ని అంటిన సంబరాలు
- -చమర్తి ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు,,,
- -కేక్ కట్ చేసి సంబరాలు చేసిన తెలుగు తమ్ముళ్లు,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారథి మన ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తెలుగు తమ్ముళ్ల నిర్వహించారు. రాజంపేటలోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు లాంటి విజనరీ ఉన్న నాయకుడు ఆద్వర్యం లో పని చెయ్యడం ఎంతో ఆనందంగా ఉందని,ఇలాంటి మంచి నాయకులు సంపూర్ణ ఆరోగ్యం తో ఆ దేవదేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు పరిపాలించాలని వారు మిగతా 2లో



# థాంక్యూ సీఎం సార్,,,

- -ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపిన ఉద్యోగులు
- -పతంతగాని ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు,,,
- -యువ ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసిన నరసింహ ప్రసాద్,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** థాంక్యూ సీఎం సార్ మీరు నిండు నూరేళ్లు ప్రజాసేవకే అంకితమై, ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడుపుతూ యువతకు భవిష్యత్తును కలిగించేలా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని యువ ఉద్యోగులు తమ ఆకాంక్షలను వెల్లబుచ్చారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను రైల్వే కోడూరు టోల్గేట్ సమీపంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతి విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల జాబ్ మేళాలో ఉద్యోగం సంపాదించిన యువత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు జన్మదిన కేక్ ను కట్ చేసి అందరికీ మిగతా 2లో



## పసుపు జెండా నమ్ముకొని, ఎత్తుకున్న వారికి
# అండగా ఉంటాం

- -తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త ది
- -కార్యకర్తలకు అన్యాయం జరిగితే అర క్షణం ఆగేది లేదు
- -కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం,,,
- -క్రమశిక్షణ గల పార్టీలో అభద్రతాభావం అవసరం లేదు,,,
- -కష్టపడే కార్యకర్తకే అధిష్టానం అధిక ప్రాధాన్యత
- -ప్రతి తెలుగు తమ్మునికి ఇబ్బందులు లేకుండా అండగా ఉంటాం,,,
- -ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు
- -టిడిపి నాయకులు కస్తూరి విశ్వనాథ్ నాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్,,



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతికార్యకర్త సొంతమని, టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి టిడిపి కార్యకర్త కుటుంబానికి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తారని, ఎవ్వరు అధైర్య పడవలసిన అవసరం లేదని టిడిపి నాయకులు కస్తూరి విశ్వనాథ్ నాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. ఆదివారం చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా కస్తూరి విశ్వనాథ్ నాయుడు కార్యాలయం మిగతా 2లో



## పసుపు జెండా నమ్ముకొని, ఎత్తుకున్న వారికి

# అండగా ఉంటాం

**(మొదటి పేజీ తరువాయి)**నందు కార్యకర్తల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం, కార్యకర్తల భద్రత కోసం నిరంతరం తపించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అలాంటి పార్టీలో కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు అంటే అది స్థానికంగా ఉన్న నాయకుల వల్ల తప్ప అధిష్టానం వల్ల కాదని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని, చంద్రబాబు పుట్టినరోజు సాక్షిగా నేటి నుండి ప్రతి కార్యకర్త సమస్యలను, బాధలను పరిష్కరించేందుకు తాము ముందుంటామని, ఎందుకంటే కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని, రైల్వే కోడూరు విజయంలో కూడా ప్రతి కార్యకర్త కష్టం ఉందని, నేడు ఆ కార్యకర్త ఆవేదన చెందడం ఎవరికి మంచిది కాదని, అందుకే తాము పసుపు జెండా నమ్ముకుని, పసుపు జెండా ఎత్తుకొని ఉన్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా, గౌరవంగా ప్రస్తుత ప్రభుత్వంలో తిరిగేలా పనిచేస్తామని వారు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జెండా కిందే ఎవ్వరైనా పనిచేయాలని, ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత టిడిపికి ఉందని, అలాంటి టిడిపి పార్టీ లో కార్యకర్త ఇబ్బంది పడడం జరగదని, యువ నేత నారా లోకేష్ కార్యకర్తలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో ప్రతి ఒక్కరికి తెలుసని, అందుకే చంద్రబాబు పుట్టినరోజు సాక్షిగా చెబుతున్నాం కార్యకర్తకు కష్టం వస్తే ఎంత దూరానికైనా వెళ్లేందుకు సిద్ధమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలాగైతే బాధలు పడ్డామో ఇప్పుడు కూడా అదే బాధలు పడే అవసరం కార్యకర్తలకు లేదని, తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తది అని, కార్యకర్తలు నారా చంద్రబాబునాయుడు కి, నారా లోకేష్ కి, పార్టీకి మాత్రమే కట్టుబడి ఉండాలని, అణగదొక్కుతాం అంటే మాత్రం పరిణామాలు మరోలా ఉంటాయని, కావున కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే భవిష్యత్తులో ఏ నాయకుడికైనా తీవ్ర పరిణామాలు తప్పవని వారు తెలియజేశారు.



# చంద్రన్న జయహో

**(మొదటి పేజీ తరువాయి)**ఆకాంక్షించారు. ప్రజలకు సంక్షేమంతో పాటు, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చే పరిపాలన దక్షత చంద్రబాబు కి ఉందని, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటి హైదరాబాద్ ను ప్రపంచపటం లో నిలిపి తన విజన్ ఏంటో ప్రపంచానికి తెలిపారని,నేడు విభజన ఆంధ్రప్రదేశ్ ను గాడిలో పెట్టీ తెలుగు ప్రజల ప్రతిష్ఠను ప్రపంచ వ్యాప్తంగా నిలిపేలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.బడుగు బలహీన వర్గాలతో పాటు ఇప్పుడు రాష్ట్రాలను ఏలుతున్న చాలా మంది చంద్ర బాబు శిష్యులే అని,అటువంటి మహా నాయకుడు 75 వ జన్మ దినం కార్యకర్తల సమక్షంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర ప్రయోజనాల కోసం, బడుగు బలహీన వర్గాల ఈ చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యం తో జీవితాంతం ప్రజాసేవ కు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.



**రాష్ట్ర రథసారథి నిండు నూరేళ్లు ప్రజా సేవకునిగా వెలగాలి చంద్రబాబు పేరిట ఆంజనేయస్వామి, అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చమర్తి,,,,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారథి నిండు నూరేళ్లు ప్రజా సేవకునిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొందాలని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు



రాజంపేటలోని ఆంజనేయ స్వామి దేవస్థానం తో పాటు, అమ్మవారి శాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోత్రం పునుగు నీళ్ల గోత్రం తో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమందికి టెక్నాలజీని పరిచయం చేసిన భవిష్యత్ సృష్టికర్త చంద్రబాబు నాయుడు అని, ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్ది వారికి ఎన్నో అవకాశాలు కల్పించారని, ఒక రాజకీయ నాయకుడిగా, ఒక ప్రజా సేవకునిగా , రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన సేవలు వెలకట్టలేనివని, అలాంటి మహా నాయకునికి ఆ దేవదేవుని ఆశీస్సులు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ప్రజా జీవితంలో మరింతగా దూసుకుపోతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, అలాగే ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచ పటంలో నిలబెట్టేలా భగవంతుడు ఆయన అండగా నిలుస్తూ, శక్తి సామర్థ్యాలను అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## పేదల పెన్నిధి నారా చంద్రబాబు నాయుడు

**అన్నా క్యాంటీన్ ఆదర్శంతో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం,,**

పేదల పెన్నిధిగా, ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం తినాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ స్ఫూర్తితో ఆయన జన్మదినం నాడు పేదలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియచేశారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా పాత బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన కార్మికులు మరియు మహిళలతో కలిసి కేక్ కట్ చేయడం అనంతరం అన్నదానం చేశారు. ఈ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కడుపు నిండాలి, తక్కువ సొమ్ముతో నాన్యమైన భోజనం అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగానే ఆయన జన్మదినం సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని, పేదల కోసం వారి భవిష్యత్తు కోసం ఎప్పుడూ ఆలోచించే చంద్రబాబు నాయుడు పేదల ఆశీస్సులతో జీవితకాలం గొప్ప నాయకుడిగా కొనసాగుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పసుపు సైనికులు అభిమానులు ప్రజలు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## థాంక్యూ సీఎం సార్,,,

**(మొదటి పేజీ తరువాయి)**పంచిపెట్టారు. అనంతరం యువ ఉద్యోగులు మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్న మా లాంటి నిరుద్యోగులకు కంపెనీలతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్ర సాంస్కృతిక విభాగం టిడిపి అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ కు అటువంటి నాయకులకు అధినేతగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రుణపడి ఉంటామని, అలాగే రైల్వే కోడూరులో పరిశ్రమలు లేకపోయినా తిరుపతి పరిసర ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్న యువనేత నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశ్రమలకు కేంద్రంగా తయారు చేసేందుకు గతంలో విజన్ 20 20, నేడు విజన్ 2040 గా టార్గెట్ పెట్టుకొని పని చేస్తున్న చంద్రబాబు నాయుడు కు యువత మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, యువత భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు పాలనలోనే సాధ్యమని వారు తెలియజేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమల దగ్గరికి వెళ్లి మరి తమ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశం ఇవ్వాలని తమకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్న పంతగాని లాంటి నాయకులు రైల్వే కోడూరు ప్రాంతంలో ఉండడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, తమ భవిష్యత్తుకు భరోసా ఇస్తున్న ఇటువంటి నాయకులకు తోడుగా తాము ఎల్లప్పుడూ నిలబడతామని, అందుకే తాము చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి థాంక్యూ సీఎం అంటూ ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తు కోసం సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరుకుంటున్నామని, ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న మన పంతగాని నరసింహ ప్రసాద్ అన్నకి కూడా తాము ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మొత్తానికి జాబ్ మేళాలో ఉద్యోగాలు సంపాదించిన యువత పంతగాని ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# సిద్ధవటం మండలంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సంబరాలు

## అన్నపూర్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలంలో అంగరంగ వైభవంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధకుడు, హైటెక్ సిటీ రూపకర్త, విజనరి లీడర్, అపార రాజకీయ అనుభవం కలిగిన మన ప్రియతమ నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను ఉదయాన్నే అన్నపూర్ణ దేవాలయంలో ఆయన పేరు మీద అర్చన చేయించి వృద్ధులు అనాధలకు పండ్లు బిస్కెట్లు స్వీట్లు పంపిణీ చేసి భారీ కేకును కట్ చేసి జయహో చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ కోలాహలంగా జన్మదిన వేడుకలను పండుగ వాతావరణం లో మండలంలోని పరమాత్మ సేవా సంస్థ అనాధ వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అయితే నేమి ఇప్పటి ఆంధ్రప్రదేశ్ అయితే నేమి తన మేధా సంపత్తితో అకుంటిత దీక్షతో రోజుకు 20 గంటలు శ్రమిస్తూ అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న మన వారియర్ నారా చంద్రబాబునాయుడు ని మండలంలోని పలువురు టిడిపి నాయకులు కొనియాడారు. గత పరిపాలనలో రాక్షస పాలన జరిగిందే తప్ప అభివృద్ధి అనే ఊసే లేకుండా పోయింది. అప్పుల కుంపటిలా మారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకపక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధి అనే నినాదంతో ప్రతి పేద కుటుంబానికి మంచి జరిగేలా తన అనుభవమును ఉపయోగించి ముందుకు నడిపిస్తున్న మన ముఖ్యమంత్రివర్యులకి ఇవే మా పుట్టిన రోజు శుభాకాంక్షలు. గత పాలనలో ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అవమానాలు కష్టాలను భరిస్తూ రాక్షస పాలనను ఎదుర్కొంటూ మొక్కవోని దీక్షతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలు కాకుండా రాజకీయ ప్రణాళికలు వేసుకుంటూ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం లోకి వచ్చిన 9 నెలల కాలంలోనే కేంద్ర సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. వృద్ధులకు వికలాంగులకు పింఛన్ పెంపు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ రైతులకు గత ప్రభుత్వం ఎగరవేసిన బిల్లులు చెల్లించడం రోడ్లు ఎక్కడైనా సర్వాంగ సుందరంగా ఉంచడం, మరుగున పడిపోయిన అమరావతికి పూర్వ వైభవం వచ్చేలా పోలవరం నిర్మాణానికి అవరోధాలు తొలగించి నిధులు సమకూర్చడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను అనుసరిస్తూ అవినీతి అనే పదం వినపడకుండా కులము మతము పార్టీలు అనే తారతమ్యం లేకుండా ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించే విధంగా చర్యలు తీసుకుంటూ అటు ప్రజానాయకులు ఇటు అధికారులు మమేకమై ప్రజల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న అపర బ్రహ్మ మన నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు (దశ) మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి , బాల్ రెడ్డి ,రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కాడే





శ్రీనివాసులు నాయుడు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష , నియోజకవర్గం టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ నాగూరు వీరభద్రుడు , మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి , సర్పంచు ప్రతినిధులు తుర్ర ప్రతాప్ నాయుడు , భాస్కర్ రెడ్డి , వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి ,టీడీపీ మాజీ మండల అధ్యక్షులు సామా శ్రీనివాసులు, మాజీ నిత్య పూజకోన దేవస్థానం చైర్మన్ రాజేంద్రప్రసాద యాదవ్ , నాగం నరసింహ రెడ్డి ,మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వీరనాల రామచంద్ర,తెదేపా నాయకులు శేఖర్ రెడ్డి, రమణా యాదవ్, బోడిచర్ల శ్రీనివాసులు, మల్లికార్జున్ రెడ్డి, వెంకట్రామయ్యయ నాయుడు వెంకటయ్య, ప్రసాద్ నాయుడు, పాలకొండయ్య యాదవ్, క్రిష్ణ యాదవ్,మసా బాలకృష్ణ,ముస్లిం మైనారిటీ నియోజకవర్గ సెక్రటరీ కమాల్ బీ, టీడీపీ యువనాయకులు హరి ప్రసాద్, మురళి, బషీర్, వినోద్, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం : చదివిన స్కూలుకు ఇన్వర్టర్ బహూకరణ

**కలికిరి మేజర్‌న్యూస్:** 2002 - 2003 సంవత్సరం చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక మండలంలోని మేడికుర్తి గ్రామపంచాయతీ హైస్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 2002- 2003 సంవత్సరం చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులు అందరూ ఒకటై తాము చదువుకున్నప్పుడు ఉన్నటువంటి జ్ఞాపకాలను మరుపురాని సన్నివేశాలను గుర్తించుకొని ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని ఆనందదాయకంలో మునగడం జరిగింది. తాము చదువుకున్నప్పుడు ఉన్నటువంటి గురువులను ప్రతి ఒక్కరిని పిలిపించి వారికి పాదాభివందనం చేసి కృతజ్ఞాభివందనములతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం తాము చదువుకున్న స్కూలుకు ఏదో ఒక మేలు చేయాలని సదుద్దేశంతో విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యుత్ అంతరాయంతో ఇబ్బంది పడుతున్న కారణంగా స్కూలుకు తాము చిన్న బహుకరణగా ఇన్వర్టర్ ను బహుకరించడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి గురువులకు వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులు ముఖ్యంగా రవీందర్ రెడ్డి, లోకేష్ కుమార్, గౌస్ బాషా, యుగంధర్, అనిల్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు బోధనలు...మానవ జీవితానికి సోపానాలు

## - వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రేమ,దయ,క్షమాగుణం,ఆదర్శ జీవితానికి నిదర్శనంగా క్రీస్తు మళ్ళీ జన్మించిన రోజే ఈస్టర్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని మదనపల్లె మండలం, గుడిసెవారిపల్లి సీఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత పెద్దలు,స్థానిక క్రిస్టియన్లు, వైసిపి నాయకులు నిస్సార్ అహమ్మదుకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.పవిత్రఈస్టర్ రోజున ఏసుక్రీస్తు ఇచ్చిన అపూర్వ సందేశం మనుషుల జీవితాల్లో కూడా ప్రేమ,శాంతి, సంతోషం ఎప్పటికీ వర్ధిల్లాలనినిస్సార్అహమ్మద్మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ప్రతిరోజు నూతన జీవన సందేశంగా మనుషులు వర్ధిల్లాలనే ఏసుక్రీస్తు బోధనలు ప్రతి



ఒక్కరూ పాటించాలని కోరుకున్నారు.సీఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చిలో నిర్వహించిన ఈస్టర్ వేడుకలలో ఫాస్టర్ ఆర్ మేరీ,సెక్రటరీ మార్టిన్, అజయ్, కౌన్సిలర్‌పాల్‌చంద్రశేఖర్‌యూనస్,చిప్పిలి మల్లికార్జు నరెడ్డి, కొత్తపల్లిమహేష్‌బాబు,కౌన్సిలర్‌ఈశ్వర్‌నాయక్,శారదరెడ్డి,నాగమణి,సాదిక్,యాసిన్,అబ్దుల్లా,వైఎస్సార్సీపీకార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సుకై పరితపిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కితాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబునిచ్చారు.ఆదివారం సీఎం చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకొని ఏపీ హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు,ప్రజలకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు టిడిపి ఎన్నారై విభాగం నాయకులు లోకేష్ కొణిదెల హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడని,ప్రజా రాజధాని అమరావతి,ఆంధ్రుల జీవనాటి పోలవరం పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నారని కొనియాడారు.గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని,తన అనుభవంతో రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నారని ప్రశంసించారు. అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ దేశంలో ముందుచూపు కలిగిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని,కేంద్ర ప్రభుత్వంతో సన్నిహితంగా ఉండి రాష్ట్రానికి అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సు లతో చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఎస్.ఏ.మస్తాన్,బెల్లె రెడ్డి ప్రసాద్,ప్రభాకర్, బావాజాన్,జస్వంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూడో యాత్ర

## - సేఫ్టీ డ్రైవర్ వ్యవస్థాపకులు అన్వర్ భాష



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** డ్రైవర్ జోడోయాత్ర అన్ని రాష్ట్రాలలో సేఫ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్ జోదయాత్ర చేస్తున్నాం అందులో భాగంగా ఈరోజు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూడో యాత్ర నిర్వహించడం జరిగింది .ఇక్కడ డ్రైవర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ ఒక యూనిటీ కావాలి డ్రైవర్ హక్కుల కొరకు పోరాడాలని అందరూ ఒక తాటిపైకి రావాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా డ్రైవర్ హక్కుల కొరకై ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అందులో భాగంగా సేఫ్టీ డ్రైవర్ వ్యవస్థాపకులు అన్వర్ భాష ప్రకాశం జిల్లా నుంచి ప్రెసిడెంట్ శిక్షావలి రాయలసీమ ఇన్చార్జి రామకృష్ణ యాదవ్ అనంతపురం జిల్లా నుంచి కిషోర్ కుమార్ . రైల్వే కోడూరు ప్రెసిడెంట్ వెంకీ నాయక్ రవిచంద్ర కోడూరు, శివ ప్రసాద్ ఎం రవి కుమార్, వెంకటేష్ కనపర్తి సాయి, హరి నరేష్, రవి కుమార్,వెంకటేష్‌దేవేంద్ర ,ఎం పెనోబులేసు సుబ్బారెడ్డి ,వి శివ బండ్ల మహేంద్ర, షేక్ మౌలా రవికుమార్ ,కే బాలకృష్ణ ,రమణ వెంకటరమణ లింగాల శివ ,మల్లెల వెంకటేష్ ,భర్త కుమార్, కరీం శ్రీనివాసులు, సుబ్బ రాయుడు తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
21 ఏప్రిల్ 2025

# ఒంటిమిట్టలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

### టిడిపి నేత గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలు, అభిమానులు




**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట కోదండ రామ స్వామి ఆలయ సమీపంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల నాయ కుడు గజ్జల నరసింహారెడ్డి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించు కుంటూ పండుగ వాతావరణం లో జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాక్షస పాలన జరిగిందే తప్ప అభివృద్ధి ఏమాత్రం చేయలేదన్నారు చివరికి అప్పులు మిగిల్చి వెళ్లారని తిరిగి రామరాజ్యం కావాలంటూ ప్రజలందరూ చంద్రబాబు నో గెలిపించుకోవడం జరిగిందని కూటమీ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలల కాలంలోనే కేంద్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పెంపు గత ప్రభుత్వం ఎగరవేసిన బిల్లులను చెల్లించడం మారుమూరు ప్రాంతాలకు సైతం రోడ్లు వేయడం పడిపోయిన అమరావతికి పూర్వవైభం వచ్చేలా పోలవరం నిర్మాణానికి అవరోధాలు తొలగించి నిధులు సమకూర్చడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను అనుసరిస్తూ అవినీతి పదం అనే వినపడకుండా కుల మతాల తేడా లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు అనంతరం వందల సంఖ్యలో చేరుకున్న ప్రజలందరికీ అన్ని రకాల తో రుచికరమైన భోజనం అందించి కార్యకర్తలు ప్రజల దీవెనలను పొందారు. ఈ కార్యక్ర మంలో మౌలాలి, చామ సుబ్బారెడ్డి (బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు), ఎం.వి.రమణ, డాక్టర్ శివకుమార్, జి.ఆదినారాయణ, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి, చింతగింజల సుబ్రమణ్యం, పివి రమణ, జయసింహారెడ్డి, నాగరాజా, పత్తి సుబ్బరాయుడు, హుస్సేన్, పీరా, రోశయ్య, మధు, శ్రీనివాసులు, ఐవారయ్య, కత్తి చంద్ర, శివ, జై కృష్ణ ప్రసాదు,వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మి రెడ్డి, రామాంజనేయులు, మోదుగుల వెంకటసుబ్బయ్య, రవి స్కూల్ చైర్మన్ రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీనివాసులు, విక్రమ్, రాజా, శివ, చిన్న పుల్లయ్య, ఈశ్వర యాదవ్, మ, బాలకృష్ణ, వినోద్ రెడ్డి, గఫూర్, రవిశంకర్, చెన్నయ్య, పెంచలయ్య,సాంబయ్య,బూత్ కమిటీ కన్వీనర్ నాగరాజా, చిరంజీవి బాబు, సాయి రవి, వెంకటయ్య, చంద్రపాలెం చిన్నారి సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, బోడిచర్ల శ్రీనివాసులు, మల్లికార్జున, శివారెడ్డి, ఇబ్రహీంపట్నం చామ సుబ్బారెడ్డి, శివరాంరెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాబు పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

### ఆయన వందేళ్లు సుఖంగా జీవించాలి - ఘనంగా జన్మదిన వేడుకలు



**నందలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నందలూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ, జిల్లావక్ఫ్ బోర్డ్ మాజీ కార్యదర్శి అమీర్, తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అధికార ప్రతినిధి కానుకృతి వెంకటయ్య అన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా అరవపల్లి లోని గ్రామపంచాయతీ ఆఫీస్ సర్కిల్లో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మరో 20 ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించి అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు. ఆయన నుండి నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు లాంటి మహోన్నత వ్యక్తి రాష్ట్రానికి లభించ రన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం భాజపా జనసేన నాయకులు మోడపోతుల రాము భీమా మునుస్వామి ధనుంజయ నాయుడు తుమ్మాది శివకుమార్ సౌమ్యనాథ షామియానా సప్లయర్స్ సుబ్బ నరసయ్య గంగాధర్ అక్కి వెంకటరమణ షేక్ మౌలా అల్తాఫ్‌సయ్యద్‌దాదా పీర్ మారే శివకుమార్ బెస్త సుబ్రహ్మణ్యం వేణుగోపాల్ సుధీర్ పల్లె నాగయ్య కమల్ భాష ఆంజనేయులు చామంతి పెంచలయ్య జంబు రవీంద్రబాబు పసుపులేటి సుబ్రహ్మణ్యం డిస్కోమని కుర్ర మణి యాదవ్ సుబ్బరాయుడు మస్తాన్ గోపాల్ వెంకటేష్ సుదర్శన్ హెచ్ డి ప్రసాద్ గిద్దలూరు సుబ్బా నర్సయ్య భారతీయ జనతా రాష్ట్ర నాయకులు గోపినేనిహిమ గిరినాథ్ యాదవ్ ఆదినారాయణ జనసేన నాయకులు ఆకుల చలపతి గురువి గారి వాసు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# కాశినాయన వృద్ధాశ్రమంలోని అవ్వాతాతల మధ్యలో పుట్టిన రోజు వేడుకలు





**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ కుమార్తె చిన్నారి కిరణ్య పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం ఉదయం ఒంటిమిట్ట మండలం కొత్తమా ధవరం సమీపంలోని శ్రీ కాశినాయన వృద్ధాశ్రమంలో వున్న ఆత్మీయ అవ్వా తాతల మధ్యలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్దులకు మరియూ బస్టాండు దేవాల యాలు రోడ్డు సైడు వుండే అనాథలకు, నిరాశ్రయులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు, గ్లూకోజ్ (డి) ప్యాకెట్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు చిన్నారి కిరణ్యకు తమ దీవెనలు అందించి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకుని మరింత మందికి సేవచేసేగుణాన్నిచిన్నతనంనుండి అలవరచు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన ఊరికోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఉప్పల రామక్రిష్ణ, పుత్తా సుధీర్ రాయల్, విష్ణు తేజ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ సీతారామ కళ్యాణం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోనిడిబిఎన్ పల్లెలో ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ సీతా రామ, లక్ష్మణ, హనుమ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక అలంకరణగావించి కృష్ణ స్వామి ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారామకళ్యాణంకమనీయంగా నిర్వహి ంచారు. ఈ కళ్యాణానికి డి.బి.ఎన్ పల్లె గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచిఅశేషంగాపాల్గొన్నప్రజలకు ఎటువంటి అసౌకర్యంకలగకుండాగ్రామపెద్దలు, నిర్వా హకులు చలువ పందిళ్ళు, కూలర్లు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనం తరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతా రామ రాథోత్సవంకార్యక్రమంఉంటుందని నిర్వా హకులుతెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్ద లుటీ.నారాయణ,టీ.హరికృష్ణ, ఎం.బాల నరసయ్య, కే.సుబ్బారాయుడు, ఎస్. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు భరోసా కల్పిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

### - కొనియాడిన టిడిపి నాయకులు లోకేష్ కొణిదెల - దివ్యాంగులు,పేద విద్యార్థులకు ఆర్థికసాయం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతకు రోల్ మోడల్ లాంటివారని మదనపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు లోకేష్ కొణిదెల కితాబునిచ్చారు.ఆదివారం రోజా ప్లాట్స్ నందు ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపి,విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులోనూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తు న్నారని,ఆయనే తనకు స్ఫూర్తి అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్నారని కొని యాడారు.అనంతరం ఏపీ హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ టిడిపి కార్యక్రమాలు,సేవా కార్యక్ర మాల్లో టిడిపి ఎన్ఆర్ఐ లోకేష్ కొణిదెల ముందుంటారన్నారు.ప్రతి ఏడాది సీఎం పుట్టినరోజున పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం గొప్ప విషయమన్నారు.అంతేకాకుండా ఆపదవేళల్లో టిడిపి కార్యకర్తలకు



అండగా నిలుస్తున్నారన్నారు.ఇటువంటి నాయకులు పార్టీలో ఉండడం గర్వంగాఉందన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న సీఎంచంద్రబాబునాయుడుఆయురారోగ్యాలతో జీవించాలని, ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా పేద విద్యార్థులు,దివ్యాంగులు 20 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నవీన్ పెరవలి,నిరంజన్ నాని,నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు ప్రభాకర్,మహేష్ రాటకొండ,వంశీ శ్రీ నరసింహ,గగన్ సాయి,సురేంద్ర,బావాజాన్,శివ తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర నిర్మాత,అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు



– ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఆర్.జె.వెంకటేష్ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర నిర్మాత,అభివృద్ధి ప్రదాత అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.టిడిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా,ఆర్.జె.వెంకటేష్,నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులోనూ ఏపీ ప్రజల శ్రేయస్సు,రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు.తన ముందుచూపు విధానాలతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దిగ్విజయంగా ముందుకు నడిపిస్తు న్నారని కొనియాడారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన,బిజెపిలతో జతకట్టి రాష్ట్రాన్నిదేశంలోనేఅగ్రగామిగానిలిపేందుకుఎంతో కృషి చేస్తున్నార న్నారు.సీఎం చంద్రబాబు సేవలు రాష్ట్రానికి ముమ్ముందు ఎంతో అవసరమని,ఆ భగవంతుడు ఆయనకు ప్రజలకు మరింత సేవచేసే శక్తిని ప్రసాదించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్ చౌదరి,సూదీళ్ల సుధాకర్,బీదం గురునాథ్ యాదవ్,గౌస్ అజాం,జీవి నాయుడు పెద్ద సంఖ్యలో పసుపు సైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**కలికిరి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను కలికిరి అమర్నాథ్ రెడ్డి భవనంలో టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కలికిరి పట్టణంలోని టిడిపి కార్యాలయం,అమర్నాథ్ రెడ్డి భవనంలో టిడిపి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి, నవ్యాంధ్ర ప్రదేశ్ లో 15 సంవత్సరాలు పాటు ఆంధ్ర రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఎన్టీరామారావు అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రం తో పాటు పార్టీని కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని, ఆయన అడుగు జాడల్లో నాయకులు కార్యకర్తలు నడిచి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మరిన్ని సంవత్సరాలు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, కలికిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, నాయకులు అగస్తీశ్వర్, ఎర్రం రెడ్డి, దినకర్, వాటర్ షెడ్ రవి, వైజాగ్ భాషా, శ్రీనివాస్ వర్మ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత...




అగ్నిమాపక అధికారి నరసింహులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు అగ్నిమాపక కేంద్రములో ఆదివారం వారోత్సవాలు చివరి రోజు సందర్భంగా ప్రజలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అగ్నిప్రమాద నివారణకు ఉపయోగించే పరికరాలు, మరియు రెస్క్యూ పరికరాలతో ఇండ్లలో జరిగే గ్యాస్ ప్రమాదముపై ప్రదర్శన చేసి చూపించి,వాటిని ఉపయోగించే విధానం,వాటి నివారణకు చర్యలు ఎలా తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత అని,ఇంటిలో ఎలక్ట్రికల్ ఫైర్స్ జరగకుండా ఐఎస్ఐ మార్క్ ఉన్న ఎలక్ట్రికల్ పరికరాలు వాడాలని, వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అంతే కాకుండా అగ్నిమాపక వారోత్సవాలలో చివరి రోజు సందర్భంగా మదనపల్లి అగ్నిమాపాక కేంద్రం వారి ఆధ్వర్యంలో జరిగే రక్తదాన శిబిరంలో ములకలచెరువు అగ్నిమాపక సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.ములకలచెరువు ఫైర్ స్టేషన్ పరిధిలో ఎక్కడ అయినా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే 08582 /294455 లేదా 9963736976 లేదా 101కి సమాచారం ఇవ్వవలసిందిగా అగ్నిమాపక అధికారి నరసింహులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణయ్య,గణేష్,వీరభద్ర, అల్లాబక్షు, మల్లికార్జున, మనోజ్,రసూల్,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం

– బిజెపి ఆధ్వర్యంలో మదనపల్లిలో ప్రత్యేక సెమినార్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మదనపల్లి పట్టణంలోని శ్రీకృష్ణ రెసిడెన్సీలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కదిరి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు మిట్టా పార్థసారధి మరియు రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రమణ్యం ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఒడిదొడుకుల మధ్య జీవనాన్ని సాగించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే కాదు,యావత్ భారతావని తమ సొంత ఆస్తిగా చెప్పుకోదగిన వ్యక్తి అని పేర్కొన్నారు.అంబేద్కర్ జీవనం స్ఫూర్తిదాయకమని,అటువంటి స్ఫూర్తిదాయక వ్యక్తిని నెహ్రూ కాంగ్రెస్ పలు విధాలుగా అవమానపరిచిం దన్నారు.ఆయన ఉన్నతిని ఓర్చుకోలేక ఎన్నికల్లో ఆయనను ఓడించడానికి తీవ్రంగా నెహ్రూ కుట్రలు పన్నారని ఆరోపించారు.తమ కుటుంబ సభ్యులకు బతికుండగానే భారతరత్న ప్రకటించుకున్న కాంగ్రెస్ జాతి యావత్తు గర్వించదగ్గ అంబేద్కరుని మాత్రం ప్రకటించలేకపోయిందని విమర్శించారు. ఆయనకి బిజెపి భాగస్వామ్య ప్రభుత్వమైన థర్డ్ ఫ్రంట్ కాలంలో భారతంలో ప్రకటించడం జరిగిందని,ఆయన స్ఫూర్తికి నిజమైన గౌరవిస్తున్నదని గుర్తు చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ సార థంలో అంబేద్కర్ జీవిత విశేషాలను మంచి జీవితాలుగా అభివృద్ధి చెందుతుందని,ఆయన జన్మించిన ప్రాంతాన్ని జన్మభూమి గాను, ఆయన ఉన్న విద్య అభ్యసించిన ప్రదేశం కలిగిన ముంబైలో చైత్రభూమిని అభివృద్ధి పరిచి గౌరవం ఇచ్చిందిన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి వేడుకల జిల్లా కన్వీనర్ ఆనంద్ గజపతిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శులు,యల్లంపల్లి ప్రశాంత్, కృష్ణమూర్తి,కృష్ణ యాదవ్,ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,కో-కన్వీనర్ మధు,బర్నేపల్లి రవికుమార్,నరేంద్ర కుమార్ రెడ్డి,రూరల్ మండలఅధ్యక్షులుతరికొండవెంకటరమణారెడ్డి,బండిఆనంద్, భువనేశ్వరిసత్య,సునీత,రాజంపేటమహిళామోర్చా బాలజ్యోతి పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్లు కూడలి ఆదివారం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినవేడుకలు తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డిఆదేశాలమేరకు పారిశ్రామిక వేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గసమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు,నియోజకవర్గంలోనిటిడిపి కుటుంబ సభ్యుల మధ్య 75 కేజీల భారీ కేకును కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసమే కృషి చేస్తూప్రజలమనిషిగా సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావిగా సంపద సృష్టికర్తగా తెలుగు ప్రజల నమ్మకమైన నాయకుడిగా నిజాయితీకి నిలువెత్తు రూపంగా రాష్ట్ర దేశ నాయ కులందరికీ ఒక ఆదర్శవంతుడిగా గర్వించదగ్గ ఉత్తమ నాయకుడుమననారా చంద్రబాబు నాయుడు అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వీరబల్లిలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** వీరబల్లిలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.హరిహరాదుల దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాబు పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు ,కార్యకర్తలు .ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు సారథ్యంలో మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు. పాల్గొన్న పలువురు, నాయకులు కార్యకర్తలు.

# అంగరంగ వైభవంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు స్థానిక టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎన్టీఆర్ ఘాట్ లో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటం ముందు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్ధమ్మ, మండల స్థాయి నాయకులు దేరంగులచంద్ర,తులసీదర్ నాయుడు, బేరి శ్రీనివాసులు, ఉత్తమ రెడ్డి, రామచంద్ర,చంద్ర శేఖర్, సోమశేఖర్, జగదీష్, నాగేంద్ర నాయుడు, ధన శేఖర్, రాజశేఖర్, రెడ్డప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమంలోవెంకటరెడ్డి, నరసింహులు,బాలాజీ,రామలింగారెడ్డి, రమణ, శ్రీనివాసులు,దుర్గ,రాజన్న,రామ్మోహన్ రెడ్డి, వెంకటరమణ,బాలరాజు ,సూరి,పాల్గొన్నారు.



## మస్తానయ్య మరణం మండలానికి తీరని లోటు

లయన్స్ క్లబ్ సభ్యులు



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు లోని పలు ప్రజా సమస్యలపై పోరాటం జరిపిన ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దివంగత శ్రీ పోతురాజు మస్తానయ్యఇటీవల అకాల మరణం చెందగా వారి స్మృత్యర్థం నందలూరు లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ మరియు మానవత స్వచ్ఛంద సంస్థలఆధ్వర్యంలోసంయుక్తంగా అరవపల్లి ఆర్అండ్‌బికూడలినందు నివాళులు అర్పించే కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో చిన్ననాటి మిత్రులతో పాటు పుర ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున జరిగిన అల్పాహార వితరణ కార్యక్రమంలో మస్తానయ్య సోదరుడు కుమారుడు ఇంకా స్థానిక ప్రజలు యువత పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుగుంట రమేష్ నాయుడు, మన్నెం రామమోహన్,కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, జంగం శెట్టి సుబ్బయ్య, మోడపోతులు రాము, గంధం గంగాధర్, గురుప్రసాద్,గుండుసురేష్,సునీల్ రెడ్డి,ఆంజనేయులు, కానకుర్తి వెంకటయ్య, హిమగిరి, ఆదినారాయణ, వేణు , అల్లం అశోక్, విస్డం సుధాకర్, వెంకటేష్, రమేష్ రాయల్, బాలు( అన్నమయ్య స్కూల్ ), ఎల్లయ్య, మోహన్ రెడ్డి, పరిటాల ప్రసాద్ ఇంకా పలువురు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సత్తాచాటిన శ్రీ వెంకట రెడ్డి సిద్ధార్థ విద్యార్థులు

– అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఇ.వెంకట రెడ్డి





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జేఈఈ మెయిన్స్ ఫలితాలలో పట్టణంలోని శ్రీవెంకట రెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రిన్సిపాల్ ఇ.వెంకట్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఈ.వెంకట రెడ్డి మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో బి.తనుశ్రీ 95.88 శాతం మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలవగా,పి.దేదీప్య సాయి 93.66 శాతంతో పట్టణంలో ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రకటించారు. అదే క్రమంలో పి.మహమ్మద్ సోహిల్ 90.56 శాతం,జి.మిథున్ హరిహరన్ 88.83 శాతం,పి.ఆల్మస్ 82.88శాతం,డి.మోక్షజ్ఞ రెడ్డి 80.30 శాతం మార్కులతో సత్తాచాటారన్నారు. తమ కళాశాల విద్యార్థులు వరుస విజయాలు సాధిస్తూ పట్టణంలో అగ్రస్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే క్రమంలో పి.దేదీప్య సాయి ఆల్ ఇండియాలో 3578 ర్యాంక్ సాధించి పట్టణంలో మొదటి స్థానంలోను,బి.తను శ్రీ 8973 ర్యాంకుతో పట్టణంలో ద్వితియ స్థానంలోనిలవడం జరిగిందని వివరించారు. ఈ విజయాలకు కారణమైన విద్యార్థిని ,విద్యార్థులకు అధ్యాపకులకు విద్యార్థుల తల్లిదండ్రులకుకళాశాలప్రిన్సిపాల్ ఇ.వెంకటరెడ్డి డైరెక్టర్ హేమంత్ కుమార్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# మే డే విజయవంతం చేద్దాం

– మే 20న సార్వత్రిక సమ్మె విజయవంతం చేద్దాం – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

– మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నెలకొన్న కార్మిక సమస్యలు పరిష్కారం చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ ఆరోపించారు ఆదివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .మేడే పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం అన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ–స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టింద న్నారు. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందన్నారు. పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ముకాసింది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలు, సమస్యలపై ఉద్యమాలు జరిగినప్పటికి బిజెపి ప్రభుత్వం లెక్కచేయలేదన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోర్టులను వ్యతిరేకించి నప్పటికి బిజెపి కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి నిశ్చయించు కుందన్నారు. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారు. ఈ పూర్వరంగంలో కార్మిక వర్గ హక్కులకు ఉరితాడులుగా మారిన ఈ నాలుగు లేబర్ కోడ్లను దేశవ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ భారత దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కోరారు. మున్సిపాలిటీ కార్పొరేషన్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్‌యూనియన్‌జిల్లాఅధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తల వెంకట రమణ, కేశవరావు,హరి,శేషాద్రి,రాచరాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి భరోసా



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి భరోసా కల్పించారు. ఆదివారం పట్టణంలో ఆయన పర్యటించి రంగసముద్రం రోడ్డులోని వైకాపా నాయకులు,కార్యకర్తలు యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవలసిన అవసరం లేదని,ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలు నెరవేర్చకపోగా తప్పుడు కేసులతో వైసీపీ నాయ కులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్ని తప్పుడు కేసులుపెట్టినవైఎస్ఆర్సిపికార్యకర్తలు,ప్రజాప్రతినిధులు భయపడాల్సిన అవసరం లేదని,వారి తరఫున పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. నాయకులు,కార్యకర్తలే పార్టీకి ప్రధాన బలమని,వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ, వేములేటికోట సర్పంచ్ రవి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి, వైసిపి ప్రచార కార్యదర్శి అయూబ్ భాష, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అభిలాష్ రెడ్డి, మాజీ ఒకటో సచివాలయ కన్వీనర్ గుమ్మడికాయల చాంద్ భాషా,గుడిపల్లి సర్పంచ్ రఘు, సోషల్ మీడియా మండల కన్వీనర్ పవన్,వైసిపి నాయకులు సాయి,సద్దాం,సబ్జీ, బీసీ కాలనీ బాబ్జాన్,బుక్ స్టాల్ అమర వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు



**నందలూరు మేజర్‌న్యూస్:** అభివృద్ధికి మారుపేరే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అని టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం చంద్రబాబు 75వ జన్మదిన సందర్భంగా నందలూరు వెలసిన శ్రీ సౌమ్యనాథ స్వామి దేవాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరివేణుగోపాల్ఆధ్వర్యంలోప్రత్యేకపూజలు నిర్వహించి, అనంతరం 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూశ్రీ సౌమ్యనాథుడు చంద్రబాబు నాయుడుకి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా రాష్ట్రం అభివృద్ధి పదంలో నడిపించే శక్తిని ఆ దేవదేవుడు ప్రసాదించాలని కోరారు. చంద్రబాబునాయుడు ఒక విజినరీ నాయకుడని రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే ఉందన్నారు డీఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితిని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల వరకు పెంచారని అన్నారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని అందుకు చంద్రబాబు నాయుడు కి నిరుద్యోగులు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుజంగం శెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, నందలూరు సర్పంచ్ మోడపోతులరాము, బీసీ సెల్‌పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శిచుక్క యానాది, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేష్ ,టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధికార ప్రతినిధి మొగిలి కాలవశివ,పాటూరు,నాగిరెడ్డిపల్లి టిడిపి గ్రామ అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్, గంధం గంగాధర్, గౌడ్ సంఘం యూత్‌ఉమ్మడికడపజిల్లా అధ్యక్షులు బండారు రెడ్డి శేఖర్, బూత్‌కన్వీనర్లుకన్వీనర్‌బూసెట్టికిరణ్,మనీ ,వరదయ్య నాయకులు గంగనపల్లి శ్రీనివాసులు ,పునగాని రాము యాదవ్, సాయి, రమేష్ ,గంగాధర్, వేణు ,భాను ప్రకాష్, రాజా ,మధు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, విజనరీ లీడర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ నందు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు రాజంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేసి విచ్చేసిన వారందరికీ ఉదయం అల్పాహార విందు ఏర్పాటు చేసే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా నారా



వారిపల్లిలో ఒక వ్యవసాయ కుటుంబంలో నారా ఖర్జూర నాయుడు - అమనమ్మ దంపతులకు జన్మించారని., ఆయన విద్యార్థి దశ నుండే లీడర్ నాయకత్వాన్ని పునికర్చుకున్నారని. విద్యాభ్యాసం అనంతరం రాజకీయాల్లోకి రావడం మొదటిసారి చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నిలబడి గెలవడం, అనంతరం మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎదిగి రాజకీయాల్లో తల పండిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఇంకా రాష్ట్ర అభివృద్ధి సాధకుడు, అలుపెరుగని శ్రమజీవి, అనుక్షణం ప్రజాహితం కోసం పనిచేసే నవ్యాంధ్రా నిర్మాత, దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించినమేటి రాజకీయవేత్త తెలుగురాష్ట్రాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగుజాతి ముద్దుబిడ్డ అయినటువంటి చంద్రబాబు నాయుడు కి ఆ దేవదేవుడు శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు మరియు ప్రజలందరి ఆశీర్వాదంతో సంతోషంగా ఉండాలని మేమందరం కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న టిడిపి శ్రేణులు



**రామాపురం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు75వ పుట్టిన రోజు వేడుకలను మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా జరుపు కొన్నారు విజనరీనేత నిత్య కృషివలుడు అలుపెరుగని పోరాటయోధుడు అభివృద్ధిప్రదాతసంక్షోభాన్ని సంక్షేమంగా మార్చగల మేధావి సంపద సృష్టికర్త 2020 పిలుపుతో హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దిన అపర చాణిక్యుడు2040 పిలుపుతో అమరావతిని మరో విశ్వ నగరంగా తీర్చిదిద్దడానికి నడుం బిగించిన అభివృద్ధి ప్రదాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వసంతాలు పూర్తి చేసుకుని75 వసంతంలోకి అడుగుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద లక్కిరెడ్డి పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ఎం రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అల్లా బకాష్ సన్స్ రైస్ మిల్ వద్దా సరస్వతిపల్లిగ్రామ సర్పంచ్ మునీర్‌భాష ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలి యజేశారుఈకార్యక్రమంలో ఎంఎల్ వెంకట్రాంరెడ్డి అన్నయ్య జాఫర్ వలి సుబ్బరామయ్య ఇమామ్ కాసిం కేశవులు డీలర్ పెంచలయ్య బాబు భాషా అహ్మద్‌శేఖర్ టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చు

– మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) యాజమాన్యం మరియు ఎస్.వి.ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మిట్స్ కళాశాలలో ప్రాంగణంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా మాట్లాడుతూ రక్తదానం అనేది మానవతా సేవలో అత్యంత గొప్పదిగా పరిగణించబడుతోందన్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారు,ఆపరేషన్‌కు లోనయ్యే వారు,గర్భిణీ స్త్రీలు తీవ్రమైన అనారోగ్యంతో బాధపడే వారికి రక్తదానం ఎంతో అవసరం. ఇది కేవలం అవసరమైన వారికి సహాయపడడమే కాకుండా,రక్తదాత ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని,పాత రక్తకణాలు తొలగి పోయి, శరీరంలో కొత్త కణాల ఉత్పత్తి జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పర చడంలో సహాయ పడుతుందన్నారు. అంతేకాక, ఇది ఒక మంచి పౌరుడిగా మన సామాజిక బాధ్య తను నిర్వర్తించినట్లవుతుందన్నారు. అత్యవసర సమ యాల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు బ్లడ్ బ్యాంకు ల్లోనిల్వచేయడం చాలా అవసరమన్నారు. అటువంటి రక్తనిల్వలు మనం రక్తదానం చేయడం ద్వారా ఏర్పడతాయన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ముందు కొచ్చి రక్తదానం చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులుఎంతోఆసక్తితోఈకార్యక్రమంలో పాలొన్నా రన్నారు. సుమారు 145 మంది రక్త దానం చేశారన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల పి.జి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పనా, బాలచంద్ర నాయుడు, మెంబర్,బ్లడ్ సెంటర్,డాక్టర్ చెన్నయ్య ,ఎన్.ఎస్. ఎస్‌కో–ఆర్డినేటర్ రాజేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మార్కెట్ యార్డులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయుష్ పారంపర్య వైద్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు విశేష స్పందన లభించింది. ఆరోగ్యంపై అవగాహన పెంచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ఆయుష్ పారంపర్య వైద్య సంఘం అధ్యక్షుడు యన్. మహమ్మద్ ముక్తియార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ కె. ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయుర్వేద ద్రవ్యగుణ శాస్త్ర నిపుణులు బులుసు శీతారాం, ఎ. బాబు, రాజేంద్రప్రసాద్, మందుల తయారీ నిపుణులు కె. రామచంద్రారెడ్డి, ఔషధ తనిఖీ విభాగానికి చెందిన డా. రాం కుమార్, వైద్యులు సులేమాన్, అలాగే మహిళల ఆరోగ్య నిపుణులు డా. రాఫియా ఫిర్దోస్, తస్లీం, రేవతి తదితరులు శిబిరంలో సేవలందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, మన ఇంటి పరిసరాల్లో లభించే ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, దినసరి జీవితంలో వినియో గించే సహజ పదార్థాలతో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో వివరించారు. సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ ముక్తియార్ మాట్లాడుతూ, ప్రస్తుతం వాడుతున్న నూనె, పాలు, చక్కెర, బాయిలర్ చికెన్, ప్యాకెట్ పాలు వంటి ప్రాసెస్డ్ పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని, వాటి బదులు సంప్రదాయ ఆహార పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న 500 మంది ప్రజలకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కమిటీ సభ్యులు ఉమర్ ఖయ్యాం, షర్ఫుద్దీన్ ,గౌరవాధ్యక్షులు ఉస్మాన్ గనిఖాన్, మహమ్మద్ ఖదీర్, ఇమాం సాహెబ్, ట్రెజరర్ రౌషన్ జమీర్, జిలాన్ , మోహిబ్,నారాయణస్వామి,నబి రసూల్, సుబహాన్ మహమ్మద్ సాదిక్, నయీం తదితరుల సహకారం మరువ లేనిదని నిర్వాహకులు తెలిపారు. ఈ తరహాకార్యక్రమాలుగ్రామీణప్రాంతాల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందిం చడంలో మేల్కొలుపుగా నిలుస్తాయని ప్రజలు అభిప్రాయపడ్డారు.

## బోయినపల్లి ఘనంగా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రాజంపేట మేజర్‌న్యూస్:** ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా రాజంపేట మండలం బోయినపల్లిలో తాళ్లపాక ఆర్చ్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మజ్జిగ పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాండవులతో ద్రౌపది కళ్యాణం




**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి–కలకడ రోడ్డు మార్గంలో అంకాలమ్మ గుడి దగ్గర వారం రోజులుగా జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఏడవ రోజు ద్రౌపది కళ్యాణం నిర్వహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం పంచ పాండవులతో ద్రౌపది కల్యాణం కమణీయంగా జరిగింది. ద్రౌపదికి ఐదుగురుభర్తలు విధిలిఖితమని, ఆమె పూర్వజన్మవృత్తాంతం చెప్పి వ్యాసమహర్షి ఆమెను ఐదుగురు పాండవులు వివాహమాడటమే సరైనదని సమర్థించాడు. శ్రీకృష్ణుడు, భీష్మ, ద్రోణ కృపాదులు అఖిల రాజలోకం హర్షించారు. ఆనాటి నుండి ద్రౌపది కళ్యాణం ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అనంతరం భక్తాదులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి నల్లారి చంద్రారెడ్డి, వాటర్ రవి, చింతపర్తి సిద్దయ్య, దినకర్, మురళి యాదవ్, నిజముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువతను పెడదారి పట్టిస్తున్న డ్రగ్స్‌కు అటుకట్ట వేద్దాం..

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోమహిళలరక్షణతోబాటు డ్రగ్స్ నివారణ యాప్ ల పై కానిస్టేబుల్స్ లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర లు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిపై పోలీసులు తీసుకున్న చర్యలు అదే విధంగా మండలంలో యువతను పెడదారి పట్టిస్తున్న డ్రగ్స్ నివారణ పై పోలీసులు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలు యాప్ ద్వారా సూచించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
21 ఏప్రిల్ 2025



## పార్లమెంటు అధ్యక్షులు జగన్ మోహన్‌రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా



# గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదిన వేడుకలు







# రేగళ్ళు క్రికెట్ టోర్నీ విజేతగా గణేష్ జట్టు



**పీలేరు మేజర్ న్యూస్** : పీలేరు మండలం, రేగళ్ళులో జరిగిన క్రికెట్ టోర్నీలో మాన్సూర్ గణేష్ జట్టు విజేతగా నిలిచింది. రేగళ్ళులో గత 3 రోజులుగా నిర్వహించిన రేగళ్ళు ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 క్రికెట్ టోర్నీలో నాలుగు జట్లు పోటీపడ్డాయి. ఫైనానల్స్ లో మాన్సూర్ గణేష్ జట్టు, లియాకత్ జట్లు పోటీపడ్డాయి. చివరికి మాన్సూర్ గణేష్ జట్టు 2 వికెట్ల తేడతో లియాకత్ జట్టు పై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న లియాకత్ జట్టు 7 ఓవర్లకి 51 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. తదుపరి బరిలో దిగి బ్యాటింగ్ చేసిన గణేష్ జట్టు 6.5 ఓవెర్లలో 53 పరుగులు తీసి 2 వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్టుకి మొదటి బహుమతి రూ.10,116/- రెండవ బహుమతి రూ.7,116/- లు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను టోర్నీ నిర్వాహకులు ఎలిచెలమల షామీర్, లియాకత్ అందించారు. అలాగే బెస్ట్ బ్యాట్స్మెన్ గా భాను, బెస్ట్ బౌలరుగా బి. భాను ట్రోఫీలు అందుకున్నారు. ఈ టోర్నీకిఅంపైర్లుగాషమీవుల్లా,విజయశేఖర్‌రెడ్డి, మణికుమార్ వ్యవహరించారు.

# ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిక కట్టుబడి ఉండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు నాయుడు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఫోటో ఏర్పాటుచేసిన భారీ కేక్ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివరాం నాయుడు రుద్రరాజు ప్రసాద్‌రాజుమోహన్ బాబు సురేష్ నాయుడు మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషాకిరణ్‌నాయుడు బిసి నాయకులు బాలయ్య జనార్ధన వేములయ్య మోహన్ నాయుడు రెడ్డి శేఖర్ రాజు జనార్దన్ రాజు సుబ్బరాము బెల్లాల రమణ పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సంబరాలు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం కార్యక్రమం చేపట్టిన కూటమి శ్రేణులు



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,పీలేరు నియోజవర్గం గుర్రంకొండ, వాల్మీకిపురం, కలికిరి, కలకడ, కె.వి పల్లి, పీలేరు మండలాల్లో కూటమి కార్యకర్తల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అందులో భాగంగా పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, నల్లారి అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పరిపాలన దక్షకుడు, నిత్య కృషీ వలుడు, అలుపెరగని పోరాట యోధుడు అమరావతి రాజధాని సృష్టికర్త నవ్యాంధ్ర నిర్మాత స్వర్ణాంధ్ర ప్రదాత తెలుగు జాతి గర్వించదగ్గ కోట్లాది తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, నాయకులు, మహి ళలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# సీఎం చంద్రబాబు నాయుడు పాలన దేశానికే ఆదర్శం

## - తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు కితాబు - కంచర్ల చింటూ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : పట్టణంలోని స్థానిక చిత్తూరు బస్టాండ్ నందు లోకేష్ యువసేన వ్యవస్థాపకుడు కంచర్ల చింటూ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగారపు బాబురెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి



సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ అద్భుత పాలనతో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దృష్టిని సీఎం చంద్రబాబు నాయుడు ఆకర్షించారని కొనియాడారు. జనసేన,బిజెపి పార్టీలతో కలిసి ఏపీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారన్నారు. అదేవిధంగా కష్టకాలం నుండి నేటివరకు పార్టీ కోసం చింటూ తనవంతు కృషి చేశాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,కంచర్ల రంగస్వామి నాయుడు, దేవుడు రమేష్,మైనారిటీ నాయకులు అన్వర్ బాషా,కంచర్ల బాబీ,గల్లా భాస్కర్,నరేంద్ర, రమణ,పెరవలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పుట్టినరోజు వేళ నిరుద్యోగులకు తీపికబురు

## - 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల - శ్రీజ్ఞానాంబిక కళాశాల కరెస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజున నిరుద్యోగులకు తీపికబురు అందిందని,యువతకు కానుకగా డీఎస్సి నోటిఫికేషన్ విడుదల చేశారని శ్రీజ్ఞానాంబిక కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ వజ్రోత్సవ జన్మదిన వేడుకలు మదనపల్లె శ్రీజ్ఞానంబిక డిగ్రీ కళాశాలలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వ్యాసంచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీజ్ఞానంబిక విద్యాసంస్థల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ హాజరైన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం నుండి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు,విద్యార్థులకు, మహిళలకు, రైతులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న విషయం తెలిసిన ఆర్థికవేత్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని కొనియాడారు. అనంతరం సందర్భంగా మార్పురి రమేష్ మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందటే అది ఒక చంద్రబాబు ముఖ్యమంత్రి పాలనలోనే



నన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి 40ఏళ్లుగా అవిశ్రాంతంగా శ్రమిస్తూ,నిత్య నూతన విధానాలతో రాష్ట్రాన్ని ఆర్థికంగా,పారిశ్రామికంగా అగ్రభాగాన నిలిపిన దార్శనికుడని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత,విజన్ కలిగిన నాయకుడని ప్రతి క్షణం ప్రజాక్షేమం,ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న ఆయన విజన్,ఆయన ఉత్సాహం నేటి యువతకు,నేతలకు ఆదర్శనీయమన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన శ్రామికుడు రాజకీయ నాయకులకు నిరంతర స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. అలాగే నిరుద్యోగులకు ఈ రోజు చంద్రబాబు జన్మదిన సందర్భంగా మెగా డియస్సి 16,347 పోస్టులతో జాబ్ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి.ఉత్తన్న,టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు రాజేష్,వి.రెడ్డి ప్రసాద్,రజక సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పక్షపాతి చంద్రబాబు : టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

**రాజంపేట మేజర్ న్యూస్ :** విద్యార్థుల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన సందర్భంగా అన్నమాచార్య యూనివర్సిటీ టీఎన్ఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి ఈ వేడుకలకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు ఆయన కేక్ కట్ చేసి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థను ప్రతిష్ట చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు గతంలో చంద్రబాబు నాయుడు ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల ప్రతి పంచాయతీలో ఒక ఉన్నత పాఠశాల ప్రతి మండలంలో జూనియర్ కళాశాల ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల పెట్టిన ఘనత చంద్రబాబు నని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్మెంట్ అందక అనేకమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని అనేకమంది విద్యార్థులు చదువులు మానేశారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు రక్షణగా చంద్రబాబు నిలిచారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నేరుగా కాలేజ్ యాజమాన్యం అకౌంట్లో వేస్తున్నాడంతో విద్యార్థులకు కాలేజీకి మధ్య ఫీజు లావాదేవులు లేకుండా ప్రశాంతంగా విద్యార్థులు చదువుకుంటున్నరని ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరిగాయంటే ఆ నాయకుడు కున్న అభిమానమేంటో ఈరోజు ప్రపంచానికి తెలిసిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు శాశ్వత ముఖ్యమంత్రి అవ్వాలన్నారు. ఈ సమావేశంలో అన్నమాచార్య యూనివర్సిటీ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మోహన్, అజయ్ నాయకులు తేజాల ఆనంద్,గౌడ్ యూత్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు రెడ్డి శేఖర్ టిఎన్ఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్యమ్మ తల్లి పొంగళ్ళు మహోత్సవం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలం బొజ్జవారిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడిన శ్రీ సత్యమ్మ తల్లి పొంగళ్ళు మహోత్సవం కు హాజరై అమ్మవారిని దర్శించుకున్నా ప్రభుత్వ విప్ , రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ కూటమి నాయుకులు తదితరులు పాల్కొన్నారు.

# 50 వసంతాల పాఠశాల సంబరాలకు ఏర్పాట్లు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాలలో చదువుకొన్న పూర్వపు విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ సంబరాలు నిర్వహించుకునేందుకు సలహాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం 1974 సంవత్సరం పాఠశాల ప్రారంభం నుండి 2024 సంవత్సరం వరకు చదువుకున్న పూర్వపు విద్యార్థులు కొంతమంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులమంతా కలిసి పాఠశాల 50 వసంతాల సంబరాలను ఈ ఏడాది మే 31వ తేదీ శనివారం 1974 సంవత్సరము నుండి ఇప్పటివరకు చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా కలసి పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేసి 50 వసంతాల పాఠశాల సంబరాలలో పాల్గొనాలని కోరారు. ఇందుకోసం ఆ సంవత్సరాలలో చదువుకున్న బ్యాచ్ విద్యార్థులంతా ఒకరినొకరు ఫోన్లో ద్వారా, వాట్సాప్ ద్వారా సమాచారం అందించు కోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# వై కోట గ్రామంలో గంగమ్మ తల్లిని దర్శించుకున్న ముక్కా వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామం లో గంగమ్మ తల్లిని దర్శించుకుని ఆశీర్వాదం అందుకున్న ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారు. టీడీపీ పార్టీ ఇంచార్జ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, విందు భోజనం లొ పాల్కొన్నారు, గ్రామస్థులతో పాటు భక్తులు, కూటమి నేతలు హాజరయ్యారు.



# వయోవృద్ధుడు శంకర్ రెడ్డికి ఆర్థిక సహాయం అందించేందుకు అసోసియేషన్ కృషి

– సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజక వర్గం, బి.కొత్తకోట మండలం,గట్టు గ్రామ పంచాయతి, ఆంజినేయపురానికి చెందిన సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శంకరరెడ్డి (70) సంవత్సరాలు. ఈయన కుమారుడు బాలచంద్రా రెడ్డి బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. ఆయన తండ్రి శంకర్ రెడ్డి (70)ని హింసించడంతోపాటు,గాయపరచారని మదనపల్లె సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుకు విషయం తెలిసి పోలీసులకు 202504 18000807 ఫర్ సర్వీసెస్ (పోలీస్ సర్వీసెస్) ఈనెల 18న ఫిర్యాదునివ్వడం జరిగిందని ఎన్.మునిగోపాలకృష్ణ తెలిపారు. వెంటనే స్పందించిన బి.కొత్తకోట ఎస్.ఐ,పోలీసు బృందం శంకరరెడ్డి ఇంటికి వెళ్ళి అతడిని మదనపల్లికి తీసుకువచ్చి మదనపల్లెలో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. విషయం తెలుసు కొన్న సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసో సి యేషన్ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ,కృష్ణ కుమార్ తో కలసి ఆసుపత్రికి వెళ్లి శంకర్ రెడ్డిని పరామర్శించారు. అలాగే డాక్టరును సంప్రదించి ఆయన ఆరోగ్యపరిస్థితిపైన ఆరా తీశారు. వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారితో సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి శంకర్ రెడ్డి కుమారుడు బాలచంద్రా రెడ్డిని,ఆయన కుమార్తె విజయను కలిసి వారికి కౌన్సిలింగ్ యిచ్చారు. 2007 తల్లిదండ్రుల పోషణ



సంరక్షణ చట్టము ప్రకారము (70) సంవత్సరాలు నిండిన శంకర్ రెడ్డికి ఆయన కుమారుడు బాల చంద్రారెడ్డి (35) ప్రతి నెల రూ.10 వేలు తండ్రి జీవనం మరియు వైద్యఖర్చులకి యివ్వవలసినదగా సూచించడం జరిగింది. దీనిపై ఆయన కుమారుడు తండ్రికి నెలకు రూ.10 వేలు ఇవ్వడానికి అంగీకరించడం జరిగిందని తెలిపారు. శంకర్ రెడ్డి కుమార్తె విజయ తమ్ముడిని ఈ విషయంలో ఒప్పించడం జరిగిందని తెలిపారు.

# 139వ కార్మిక దినోత్సవం (మేడే)ను విజయవంతం చేద్దాం

– మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి – ఏఐటీయూసీ నియోజకవర్గం కార్యదర్శి ఎస్.సలీం బాషా

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నెలకొన్న కార్మిక సమస్యలు పరిష్కారం చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గం కార్యదర్శి ఎస్.సలీం బాషా,అధ్యక్షులు బి.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బి.కొత్తకోట దిగువ బస్టాండ్ స్థానిక కార్యాలయంలో ఏఐటీయూసీ నియోజకవర్గం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మేడే పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దామన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ-స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు,ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడులను వ్యతిరేకించినప్పటికి బిజెపి కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి నిశ్చయించు కుంద న్నారు. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డా యని, కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం బోర్డును ప్రారంభించాలని అలాగే ఆటో హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డును ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆటో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కుడుం శరత్,ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గపు నాయకులు పి.ఆదినారాయణ, డి.రామాంజులు, ఎండి షఫీ,బాలకృష్ణ, గఫూర్,ప్రభాకర్,బీబీ జాన్,లక్ష్మన్న,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




# వైసీపి నాయకుడిని ఎమ్మెల్యే పరామర్శ

– రఫీ ఆరోగ్య పరిస్థితిపై ద్వారకనాథ్ రెడ్డి ఆరా

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ వైసీపీ కుటుంబ సభ్యుడు పి.రఫీ అనారోగ్యంతో బెంగళూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదివారం బెంగళూరుకి రఫీని పలకరించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే తనకు ముఖ్యమని,ఎవరికి ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే అండగా ఉంటానన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన రఫీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



అన్నమయ్య జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్,బసిరెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నియోజకవర్గం వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు షేక్ అయూబ్ బాషా,కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమండ్యంలో అట్టహాసంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

– జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రియతమ నాయకుడు,భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో ముందుకు సాగుతున్న విజనరీ లీడర్,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పెద్దమండ్యం మండలం కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో భాగంగా బాణాసంచా పేల్చి,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఆయన ప్రత్యేక ముద్ర వేశారన్నారు. వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత,తెలుగు వెలుగు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అనంతరం టిడిపి కార్యకర్తలు,ప్రజలకు పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నారా



శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ రఘునాథ్ యాదవ్,వీర ఓబులేసు,నియోజకవర్గం బీసీ అధ్యక్షుడు మధుకర్ యాదవ్,శివారెడ్డి,హరి,యోగానంద రెడ్డి,పెద్దన్న, తులసీధర్ నాయుడు,ఎల్ఐసీ శ్రీన,ప్రదీప్,అక్బర్,ఇస్మాయిల్,బాబాజాన్ మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు భారీఎత్తున పాల్గొన్నారు.

## పీటర్ రాక్ చర్చిలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

– బోనాసి జాన్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు,కేక్ కటింగ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల పీటర్ రాక్ చర్చి నందు ఆదివారం గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు,మాజీ టిడిపి జిల్లా క్రిస్టియన్ సెల్ నాయకులు బోనాస్ జాన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇందులో బాగంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,కేక్ కటింగ్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ ఏపిలో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారని కొని యాడారు. ఇక క్రైస్తవుల సంక్షేమానికి అధిక ప్రాధా న్యతనుస్తు న్నారని, తన పుట్టినరోజు వేళ పాస్టర్లకు వేతనాలను విడుదల చేయడం ఆయన మంచితనానికి నిదర్శనమ న్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా క్రైస్తవుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కితాబు నిచ్చారు. జీసస్ చల్లని ఆశీస్సులతో ఆయనసంపూర్ణఆరోగ్యంతోప్రజలకు మరింతసేవ చేయాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలుమరెన్నోచేసుకోవాలనిఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో గ్లోరీ పాస్టర్ అసోసియేషన్పాస్టర్లు,క్రైస్తవసోదరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ఉపాధికి పాటుపడే నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెదేపా వై కోట యాదవ యువత




**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పట్టణ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదినోత్సవ వేడుకలకు వై కోట తెదేపా యాదవ యువత ధనుంజయ యాదవ్, కే సుధాకర్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, శ్రీహరి యాదవ్, వెంకటేష్ యాదవ్, రవి యాదవ్, సురేష్ యాదవ్, ఎస్ సుధాకర్ యాదవ్, జయకృష్ణ యాదవ్, ఈశ్వర్ కుమార్ యాదవ్, చంద్రయ్య యాదవ్, నాయుడోరీ రమణయ్య యాదవ్ మరియు తెదేపా దళిత నాయకులు రాజేంద్ర, రాజేంద్ర కుమార్ లు పాల్గొన్నారు. మొదటగా వైకోట తెదేపా యాదవ్ యువత టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూలమాలతో సత్కరించడం జరిగింది. తెదేపా యాదవ్ యువత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రస్థానం మొదలుపెట్టినాటి నుండి సుమారు 45 సంవత్సరాల నుండి ఈనాటి వరకు తెదేపా పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న సామాజిక వర్గం బిసి యాదవ్ వర్గమని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు, అమరావతి, కార్యసాధకుడు, పేద ,బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు వై కోట తెదేపా యాదవ్ యువత తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా కస్తూరి విశ్వనాథ నాయుడుకు ఇటీవల జరిగిన పరిణామాలపై, వై కోటలో టిడిపి కార్యచరణపైతెలపగాసానుకూలంగాస్పందించిన ఆయన మాట్లాడుతూ వైకోట యాదవ్ యువతకు అండగా నేనుంటానని, ఎటువంటి సమస్య ఎదురైనా నేను మీకు ధైర్యంగా నిలబడతానని మీరు ఎప్పటిలాగే పార్టీ కోసంపనిచేస్తూముందుకు కొనసాగాలని యువతకు భరోసా ఇచ్చారు.

# ఐకమత్యంతో పనిచేసి ఆప్నాను బలోపేతం చేద్దాం

– రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి పిలుపు




**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** రాష్ట్రంలోని ప్రైవేటు ప్రాక్టీసనర్స్, నర్సింగ్ హోమ్ (అప్నా) అసోషియేషన్ కలసికట్టుగా సాగుతూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని అప్నా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి కోరారు. ఆదివారం బి.కొత్తకోట మండలం, ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలిహిల్స్ నందు ఏపీ,కర్ణాటక రాష్ట్ర వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి కీలకమైందన్నారు. కార్పోరేట్ వైద్యశాలల కన్నా చిన్న మధ్యతరహా హస్పిటల్స్ ఎన్నో సమస్యల మధ్య నడుస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పది బెడ్లు ఉన్న ఆసుపత్రులకు కూడా వర్తింపజేయాలన్నారు. అంతేగాకుండా ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అవసరమన్నారు. ఆసుపత్రుల అనుమతులకు సింగిల్ విండో విధానాన్ని తీసుకు రావాలన్నారు. దీనివల్ల వ్యయప్రయాసలు చాలా మట్టుకు తగ్గుతాయన్నారు. అసోషియేషన్ సమావేశాలకు రావడం వివిధ కార్యక్రమాల ద్వారా ఇటు ప్రజలకు ఆదికార యంత్రాంగానికి మరింత చేరువ కావాలన్నారు. సభ్యుల సంఖ్య పెరగాలన్నారు. అప్పుడే మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులు,నర్సింగ్ హోంల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. వైద్య వృత్తికి సంబంధించి వివిధ కమిటీలో డాక్టర్లకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రతి జిల్లాలో పర్యటించి అప్నా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నార నాలుగైదు నెలలలోగా కమిటీలను పూర్తి చేసామన్నారు. ఇండియన్ మెడికల్ అసోషియేషన్ సహాయ సహకారంతో అప్నాను ముందుకు తీసుకుపోవడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమాలు,ఉచిత వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. రోగులకు మెరుగైన ఆపై నాణ్యమైన సేవలు అందజేయాలన్నారు. వైద్య సేవలలో డాక్టర్లకు సమస్యలు ఎదురైతే కలసికట్టుగా మాట్లాడి పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. అప్నా పటిష్టత కోసం సమయం కేటాయించి బలోపేతం కావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.